# వినియోగదారుల న్యాయ ర్యాంకింగ్‌లో పెద్ద రాష్ట్రాలలో తెలంగాణ చివరి స్థానంలో ఉందని వెల్లడించిన ఐజెఆర్ యొక్క వినియోగదారుల న్యాయ నివేదిక 2026

18 మార్చి, హైదరాబాద్:భారతదేశంలో మొట్టమొదటిసారిగా వివాదాల పరిష్కార కమిషన్ సామర్థ్యాలను పరిశీలించిన ఇండియా జస్టిస్ రిపోర్ట్ (ఐజెఆర్) నేడు కన్స్యూమర్ జస్టిస్ రిపోర్ట్ (వినియోగదారుల న్యాయ నివేదిక 2026) ను విడుదల చేసింది. భారతదేశ వ్యాప్తంగా 19 పెద్ద మరియు మధ్య తరహా (ఒక్కొక్కటి కోటి కంటే ఎక్కువ జనాభాతో) రాష్ట్రాల జాబితాలో తెలంగాణ చివరి స్థానంలో ఉంది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది, ఆ తర్వాత మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక మరియు పశ్చిమ బెంగాల్ మొదటి ఐదు అగ్రగామి రాష్ట్రాలుగా ర్యాంక్ ను పొందాయి.

**కొన్ని ప్రోత్సాహకరమైన ధోరణులు:**

- ఎస్ సి డి ఆర్ సి సభ్యులలో 0% ఖాళీలు ఉన్న 4 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ (ఎస్ సి డి ఆర్ సి ) ఒకటి. ఇక్కడ కమిషన్ లో సభ్యుల కొరత లేదు.
- 2020-2024 కాలంలో 100% కేసు క్లియరెన్స్ రేటును సాధించింది.

**ఇంకా మెరుగు పరచదలిచిన అంశాలు :**

- 2025 నాటికి, రాష్ట్ర కమిషన్‌లో అధ్యక్షుడు లేరు మరియు జిల్లా వివాద పరిష్కార కమిషన్ (డి సి డి ఆర్ సి) లో అధ్యక్షుల పరంగా 25% ఖాళీలు ఉన్నాయి.
- రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కేవలం 12 జిల్లా కమిషన్‌లు మాత్రమే ఉన్నాయి, ప్రతి జిల్లాలో కనీసం ఒక ప్రత్యేక వివాద పరిష్కార కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే నిబంధనలకు చాలా దూరంగా ఇది ఉంది.
- సగటున, రాష్ట్ర కమిషన్‌లో కేసును పరిష్కరించడానికి దాదాపు 1000 రోజులు అవసరం, ఇది నిర్దేశించిన సమయం కంటే దాదాపు 6 రెట్లు ఎక్కువ.
- తొమ్మిది చిన్న రాష్ట్రాలలో (ఒక్కొక్కటి ఒక కోటి కంటే తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలు) మేఘాలయ మొదటి స్థానంలో ఉంది, తరువాత సిక్కిం మరియు హిమాచల్ ప్రదేశ్ ఉన్నాయి.

సమాచార హక్కు చట్టం కింద చేసిన విచారణలు మరియు పార్లమెంటరీ ప్రతిస్పందనల ద్వారా పొందిన పబ్లిక్ డేటాను ప్రధానంగా ఉపయోగించి చేసిన ఈ అధ్యయనం బడ్జెట్లు, మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, పనిభారం మరియు వైవిధ్యం అనే ఫిల్టర్‌ల ద్వారా రాష్ట్ర పనితీరును అంచనా వేసింది, వినియోగదారుల రక్షణ చట్టం, 2019 ప్రకారం చట్టబద్ధమైన బాధ్యతలను నెరవేర్చడానికి రాష్ట్రాలు ఎంత బాగా సన్నద్ధమయ్యాయో ఈ ర్యాంక్ సూచిస్తుంది.

**వినియోగదారుల కమిషన్ అధికార పరిధి**

2021 నియమాల ఆధారంగా, ప్రతి స్థాయికి, ఒక నిర్దిష్ట ద్రవ్య విలువ కలిగిన ఫిర్యాదులను స్వీకరించడానికి ఒక ఆర్థిక అధికార పరిధి ఉంటుంది.

- జిల్లా కమిషన్లు - పరిగణనలోకి తీసుకున్న వస్తువులు లేదా సేవల విలువ 50 లక్షల రూపాయలకు మించని చోట ఫిర్యాదులను స్వీకరించడానికి అధికార పరిధి వుంది.
- రాష్ట్ర కమిషన్లు - ప్రతిఫలంగా చెల్లించిన వస్తువులు లేదా సేవల విలువ రూ. 50 లక్షల కంటే ఎక్కువగా ఉండి, రూ. 2 కోట్ల మించని ఫిర్యాదులను స్వీకరించే అధికార పరిధిని కలిగి ఉంటాయి.
- జాతీయ కమిషన్ - ప్రతిఫలంగా చెల్లించిన వస్తువులు లేదా సేవల విలువ రూ. 2 కోట్ల కంటే ఎక్కువగా ఉన్న ఫిర్యాదులను స్వీకరించే అధికార పరిధిని కలిగి ఉంటుంది.

**వినియోగదారుల కేసుల కాలపరిమితి విశ్లేషణ**

అధికారిక పోర్టల్ అయిన 'Confonet' (ప్రస్తుతం 'e-jagriti')లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, 2010 మరియు 2024 మధ్య (15 ఏళ్లు) దాఖలైన మరియు పరిష్కరించబడిన కేసులపై ఐజెఆర్ చేసిన విశ్లేషణ ఈ క్రింది విషయాలను వెల్లడిస్తోంది:

1. ఈ కాలంలో తెలంగాణ ఎస్ సి డి ఆర్ సి (రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్) ముందు దాదాపు 11.7 వేల కేసులు దాఖలయ్యాయి. వీటిలో 66% 'మొదటి అప్పీళ్లు' (First Appeals) - జిల్లా కమిషన్ ఇచ్చిన తీర్పుతో సంతృప్తి చెందని పక్షానికి అందుబాటులో ఉండే న్యాయపరమైన పరిష్కారం - కాగా, కేవలం 19% మాత్రమే ప్రాథమిక అధికార పరిధి (Original Jurisdiction) కింద దాఖలైన వినియోగదారుల కేసులు.

2. ఎస్ సి డి ఆర్ సి లో దాఖలైన ప్రతి 4 కేసుల్లో ఒకటి గృహనిర్మాణ రంగానికి సంబంధించినది. ఇతర ప్రధాన రంగాలు బీమా (21%) మరియు వ్యవసాయం (15%). e-jagriti పోర్టల్‌లో నిర్దిష్టంగా పేర్కొనని విభాగం- 'ఇతరాలు' (Others) - దాఖలైన మొత్తం కేసుల్లో 20% వాటాను కలిగి ఉంది.
3. ఈ కాలంలో దాఖలైన కేసుల్లో 74% పరిష్కారం కావడానికి ఒక సంవత్సరం కంటే ఎక్కువ సమయం పట్టింది. సగటున, తెలంగాణ ఎస్ సి డి ఆర్ సి ఒక కేసును పరిష్కరించడానికి సగటున 974 రోజులు తీసుకుంది; ఇది నిర్దేశించిన కాలపరిమితి అయిన 90-150 రోజుల కంటే చాలా ఎక్కువ.
4. రాష్ట్రంలోని డి సి డి ఆర్ సిలలో (జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్లు) దాఖలైన కేసుల్లో 61% పరిష్కారం కావడానికి ఒక సంవత్సరం కంటే ఎక్కువ సమయం పట్టింది, అలాగే 44% కేసులకు 20కి పైగా విచారణలు అవసరమయ్యాయి. తెలంగాణ డి సి డి ఆర్ సిలలో కేసు పరిష్కారానికి పట్టే సగటు సమయం 669 రోజులు.

ఐజెఆర్ యొక్క వినియోగదారుల డాష్‌బోర్డ్‌ను ఇక్కడ చూడవచ్చు : https://ccdash.indiajusticereport.org/

**రాష్ట్రాల ర్యాంకింగ్ ఈ క్రింద విధంగా ఉంది:**

19 పెద్ద మరియు మధ్య తరహా రాష్ట్రాలు:

| **రాష్ట్రం** | **వినియోగదారుల న్యాయ ర్యాంక్** |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 1 |
| మధ్యప్రదేశ్ | 2 |
| రాజస్థాన్ | 3 |
| కర్ణాటక | 4 |

9 చిన్న రాష్ట్రాలు:

| **రాష్ట్రం** | **వినియోగదారుల న్యాయ ర్యాంక్** |
|---|---|
| మేఘాలయ | 1 |
| సిక్కిం | 2 |
| హిమాచల్ ప్రదేశ్ | 3 |
| గోవా | 4 |

| | |
|---|---|
| పశ్చిమ బెంగాల్ | 5 |
| హర్యానా | 6 |
| తమిళనాడు | 7 |
| అస్సాం | 8 |
| ఉత్తరాఖండ్ | 9 |
| ఉత్తర ప్రదేశ్ | 10 |
| మహారాష్ట్ర | 11 |
| కేరళం | 12 |
| బీహార్ | 13 |
| గుజరాత్ | 14 |
| పంజాబ్ | 15 |
| ఒడిశా | 16 |
| ఛత్తీస్‌గఢ్ | 17 |
| జార్ఖండ్ | 18 |
| తెలంగాణ | 19 |

| | |
|---|---|
| నాగాలాండ్ | 5 |
| మిజోరం | 6 |
| త్రిపుర | 7 |
| అరుణాచల్ ప్రదేశ్ | 8 |
| మణిపూర్ | 9 |

భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ (రిటైర్డ్) సంజయ్ కిషన్ కౌల్ నివేదికను విడుదల చేస్తూ, “పార్లమెంట్ సంకల్పం ఒక చట్టంలో ప్రతిబింబిస్తుంది. కానీ ఆ చట్టాన్ని నిష్క్రియం చేస్తే సంకల్పం కూడా ఓడిపోతుంది. వినియోగదారుల రక్షణ చట్టం, 2019 దేశంలో వినియోగదారుల రక్షణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని భావించారు. అయితే, రాష్ట్ర కమిషన్లలో సగం కంటే ఎక్కువ అధ్యక్ష మరియు సభ్య పదవులు ఖాళీగా ఉండటం, అలాగే అన్ని జిల్లాల్లోనూ జిల్లా కమిషన్లు ఏర్పాటు

కాకపోవడం ఆందోళన కలిగించే విషయం. సామర్థ్య లోపాలపై మేము స్వచ్ఛందంగా (suo motu) స్వీయ విచారణ చేపట్టిన నా పదవీకాలంతో సహా, అనేక కోర్టు ఆదేశాలు వెలువడినప్పటికీ- ఈ పరిస్థితి మాత్రం అలాగే కొనసాగుతూనే ఉంది. ఈ ముఖ్యమైన అంతరాలు వినియోగదారుల రక్షణకు సంబంధించి సంస్థాగత నిర్మాణం, వేగవంతమైన మరియు ప్రభావవంతమైన పరిష్కార లభ్యతను ప్రభావితం చేస్తాయి. అంతేకాకుండా, ఇది వినియోగదారుల కమిషన్లలో ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియపై వినియోగదారులకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.." అని అన్నారు.

"వినియోగదారుల రక్షణ చట్టం అనేది సాధారణ వినియోగదారుడి రక్షణను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఒక ప్రయోజనకరమైన చట్టం" అని జస్టిస్ (రిటైర్డ్) మదన్ బి లోకూర్ అన్నారు. ఆయనే మాట్లాడుతూ రాష్ట్ర కమిషన్లలో ఖాళీలు 40% వరకు ఉండటంతో, ఈ వ్యవస్థ కేవలం మనుగడ స్థాయిలోనే పనిచేస్తోందని ఈ నివేదిక స్పష్టంగా వెల్లడిస్తోంది. మూడు కేసుల్లో ఒకటి మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. వినియోగదారుల సమస్యల పరిష్కార యంత్రాంగాలపై విశ్వాసం లేకపోవడం వల్ల వినియోగం, ఆర్థిక వృద్ధి తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని అధికారులు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైంది. వినియోగదారుల రక్షణ చట్టం అమలులోకి వచ్చిన నలభై సంవత్సరాల తర్వాత పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఈ కమిషన్లు నిజంగానే ఫిర్యాదుల పరిష్కార సంస్థలా? అనే ప్రశ్నను ఈ స్థితి లేవనెత్తుతుంది" అని అన్నారు.

ఇండియా జస్టిస్ రిపోర్ట్ ఎడిటర్ మాజా దారువాలా మాట్లాడుతూ, "2019 వినియోగదారుల రక్షణ చట్టం భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా మారుతున్న మార్కెట్ సంక్లిష్టతలకు అనుగుణంగా ప్రతిస్పందించడానికి రూపొందించబడింది. మునుపటి చట్టంతో పోలిస్తే సవరణలు మరియు ఆవిష్కరణలు ఉన్నప్పటికీ, అత్యంత ప్రగతిశీల చట్టం కూడా బలమైన సంస్థాగత యంత్రాంగాలపై ఆధారపడి ఉంటుంది. ఆర్ టి ఐ ద్వారా పొందిన డేటా వెల్లడించే దాని ప్రకారం కమిషన్లలో నాయకత్వ ఖాళీలను భర్తీ చేయడంలో అంతరాలు మరియు నిర్లక్ష్యం కనిపిస్తోంది, ఇది వినియోగదారుల రక్షణ లక్ష్యం యొక్క స్ఫూర్తిని దెబ్బతీస్తుంది మరియు అసమర్థమైన ఫిర్యాదుల పరిష్కారానికి దారితీస్తుంది. వినియోగదారుల కమిషన్లలో లింగ వైవిధ్యం అనేది కేవలం సమ్మతికే పరిమితం చేయబడిందని, పెండింగ్ కొనసాగుతుందని మరియు మధ్యవర్తిత్వం అలంకార ప్రాయంగా ఉందని, చివరికి వినియోగదారులకు సంస్థాగత పరిష్కారం మరియు పరిష్కారం యొక్క వాగ్దానాన్ని బలహీనపరుస్తుందని మేము కనుగొన్నాము" అని అన్నారు.

**మరిన్ని వివరాల కోసం, దయచేసి సంప్రదించండి:**

వలయ్ సింగ్

ఇండియా జస్టిస్ రిపోర్ట్ (indiajusticereport.org)

E: valaysingh@gmail.com

M: 9717676026

**ఇండియా జస్టిస్ రిపోర్ట్ గురించి:**

ఇండియా జస్టిస్ రిపోర్ట్ (ఐజెఆర్) అనేది వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్న అధికారిక న్యాయ వ్యవస్థ సామర్థ్యాన్ని ర్యాంక్ చేయడానికి ప్రభుత్వం స్వయంగా అందించిన గణాంకాలను వినియోగించుకునే ఒక పరిమాణాత్మక సూచిక. ఐజెఆర్ అనేది దక్ష ( DAKSH) , కామన్వెల్త్ హ్యూమన్ రైట్స్ ఇనిషియేటివ్, కామన్ కాజ్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ మరియు టిస్ -ప్రయాస్ చేపట్టిన భాగస్వామ్య ప్రయత్నం.

2019లో మొదట ప్రచురించబడిన ప్రతి ద్వైవార్షిక నివేదిక, 36 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన పోలీసు, న్యాయవ్యవస్థ, జైళ్లు, న్యాయ సహాయం మరియు మానవ హక్కుల కమిషన్‌లలో బడ్జెట్‌లు, మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, పనిభారం మరియు వైవిధ్యం యొక్క పరిమాణాత్మక కొలతల ఆధారంగా న్యాయం అందించడానికి ప్రతి రాష్ట్రం యొక్క నిర్మాణాత్మక మరియు ఆర్థిక సామర్థ్యంలో మెరుగుదలలు మరియు నిరంతర లోటులను ట్రాక్ చేస్తుంది.

అనుబంధం I: వినియోగదారుల న్యాయ ర్యాంకింగ్ సూచికలు

**Annexure I: Consumer Justice Ranking Indicators**

| S.No | Ranked indicator | Commission measured | Source | Time period |
|---|---|---|---|---|
| 1 | President vacancy | State Commissions | Lok Sabha Unstarred Question No. 5127, answered on 02.04.2025. | 2025 |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | Member vacancy | State Commissions | Lok Sabha Unstarred Question No. 5127, answered on 02.04.2025. | 2025 |
| 3 | President vacancy | District Commissions | Lok Sabha Unstarred Question No. 5127, answered on 02.04.2025. | 2025 |
| 4 | Member vacancy | District Commissions | Lok Sabha Unstarred Question No. 5127, answered on 02.04.2025 | 2025 |
| 5 | Staff vacancy | State Commissions | RTI | 2025 |
| 6 | Women among president and members | State Commissions | RTI | 2024 |
| 7 | Women share among staff | State Commissions | RTI | 2024 |
| 8 | Case clearance rate | State and District Commissions | Lok Sabha Unstarred Question No. 4320, answered on 26.03.2025 | 2020 to 2024 |
| 9 | Cases pending (%) for more than three years | State Commissions | RTI | 2025 |
| 10 | District commissions as a percentage of districts | District Commissions | Lok Sabha Unstarred Question No. 4320, answered on 26.03.2025 | 2025 |
| 11 | Budget utilisation | State Commissions | RTI | F.Y. 2024-25 |

[1] Kindly refer to the full report for detailed data tables. Available at: https://indiajusticereport.org/

[1] The Consumer Protection (Jurisdiction of the District Commission, the State Commission and the National Commission) Rules, 2021. Available at: https://consumeraffairs.gov.in/public/upload/files/232278_1732705181.pdf

[1] CONFONET was an Online Case Management System administered by the Department of Consumer Affairs to digitise the functioning of the consumer commissions across India, enabling end-to-end digital tracking from case filing to judgment at the district, state, and national levels. To modernise this framework, CONFONET 2.0 was introduced in December 2023. Subsequently, CONFONET has been subsumed into e-Jagriti, launched on 1 January 2025 as a unified platform that integrates CONFONET with other legacy systems to deliver a seamless, citizen-centric ecosystem for faster and transparent consumer justice. It allows advocates to manage cases and hearings, while providing judges secure access to end-to-end digital case files, analytics, and virtual courtrooms to facilitate faster, infrastructure-light adjudication.